క్లుప్తంగా

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం



లక్షుంపల్లెలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

యాడికి: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని లక్షుంపల్లెలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలన్నారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి మళ్లీ మోసగించేందుకు టీడీపీ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారని, అలాంటి వారిని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచు పద్మనాభరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాముడు, చంద్రనారాయణరెడ్డి, జయరంగారెడ్డి, మోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న వైపీ బాబు, పాస్టర్లు

గుత్తి: జగన్‌ను మరోసారి సీఎం చేయడమే మా లక్ష్యమని వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు వైపీ బాబు అన్నారు. పట్టణంలో శుక్రవారం పలువురు పాస్టర్లతో కలసి ఆయన 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాస్టర్లు, పెద్దలు, మేధావుల ఇళ్లకు వెళ్లారు. సీఎంకు అండగా నిలవాలని అభ్యర్థించారు. మరోసారి సీఎంగా జగన్‌ను, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. క్రిస్టియన్ సమాజమంతా జగన్ వెంటే ఉన్నారన్నారు. కార్యక్రమంలో బిషప్ వాసు అనిల్ కాంత్, పాస్టర్లు డేవిడ్ నాయక్, అబ్రహాం, సాల్మన్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కిల్స్ కాంపిటీషన్స్‌కు ఎంపిక




పోటీలకు ఎంపికైన గేట్స్ విద్యార్థులు

గుత్తి: గుత్తి గేట్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఇండియా స్కిల్స్ కాంపిటీషన్స్‌కు ఎంపికయ్యారు. వివరాలు.. అతి పెద్ద నైపుణ్య ప్రదర్శన అయిన ఇండియా స్కిల్స్ కాంపిటీషన్-2024కు సంబంధించిన ఎంపిక కార్యక్రమాన్ని మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రినియర్‌షిప్ అనుబంధ సంస్థ నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహిస్తారు. ఫ్రాన్స్ దేశంలో జరగబోయే ప్రపంచ స్థాయి పోటీల్లో 86 దేశాలు పాల్గొననున్నాయి. ఈ నెల 19న గుంటూరు, విజయవాడలో ప్రీ స్టేట్ పోటీలు నిర్వహించారు. ఇందులో గేట్స్ కాలేజీ ఈసీఈ, ఈఈఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాల్లో చదువుతున్న విజయ్‌కుమార్, వీరేష్ బాబు, రోహిత్ కుమార్, శర్వాణి, బాబా ఫకృద్దీన్, మాధుర్య పాల్గొని ఎలక్ట్రానిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, గ్రాఫిక్ డిజైన్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఫ్యాషన్ టెక్నాలజీలో ప్రతిభ చాటారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. తమ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో రాణించాలని గేట్స్ యాజమాన్యం ఆకాంక్షించారు.

హుండీ కానుకల లెక్కింపు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని కోదండరామ స్వామి ఆలయంలో హుండీ కానుకలను శుక్రవారం దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో లెక్కించారు. హుండీ లెక్కింపు ద్వారా రూ.74,310 ఆదాయం లభించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వైఎస్.బసిరెడ్డి, ఈఓ మఠం మల్లికార్జున తెలిపారు. అలాగే పాతూరులోని శ్రీరామలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు ద్వారా రూ.25,452 ఆదాయం లభించినట్లు ఈఓ తెలిపారు. నార్పల గ్రూప్ టెంపుల్స్ ఈఓ రంగస్వామినాయుడు పర్యవేక్షణలో నిర్వహించిన లెక్కింపు కార్యక్రమంలో అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వర్కింగ్ కమిటీ సభ్యుడిగా శేఖర్‌బాబు



గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌కు చెందిన దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఓపెన్ లైన్ బ్రాంచ్ సెక్రటరీ శేకర్‌బాబు జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ జనరల్ సెక్రటరీ శంకర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. శేఖర్ బాబును రైల్వే ఉద్యోగులు, కార్మికులు అభినందించారు

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దాం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



చల్లవారిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: తాడిపత్రిలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గన్నెవారిపల్లి, చల్లవారిపల్లి, జంబులపాడు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయనకు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, పూలహారాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో కలసికట్టుగా పనిచేసి వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దని ప్రజలకు వివరించాలన్నారు. అధికారం కోసం తప్పుడు హామీలతో మరోసారి చంద్రబాబు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడన్నారు. పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తన హయాంలో తాడిపత్రి నియోజకవర్గంలోని పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, నాయకులు ఆలూరు రామేశ్వరరెడ్డి, చీమలవాగుపల్లి శ్యామ్‌సుందర్‌రెడ్డి, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, మోహన్‌నాయుడు, కళ్యాణబాబు, అశ్వత్థనాయుడు, లక్ష్మీరంగయ్య, మునలయ్య, నారాయణస్వామి, వెంకటనాయుడు, ఆదినారాయణ, క్రిష్టయ్య, హాజీవలి, బాబు, ఎంపీటీసీ రవి, మధుసూదన్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

- ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని, ఆయనను మరోసారి సీఎం చేసుకుందామని శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కోరారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని జన చైతన్య నగర్ కాలనీ, ఎల్‌బీ కాలనీ, ఏపీ బర్దన్ కాలనీలలో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చరిత్రలో నిలిచిపోయేలా సాగుతోందన్నారు. అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు కుట్రలు చేస్తూ అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. తప్పుడు వాగ్దానాలు ఇచ్చిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, ఆలూరు రమణారెడ్డి, సర్పంచు పార్వతి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, ఎంపీటీసీ సుజాత, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, పుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రమోహన్, బుల్లే రాజా, సాకే లక్ష్మీనారాయణ, చంద్ర, ముత్యాల రంగా, అంజి, లచ్చి, రామ్మోహన్‌రెడ్డి, సాయి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార వర్గాలకు అండగా ఉంటా



వ్యాపారుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

- వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రశాంతతకు కేరాఫ్‌గా నిలిచిన గుంతకల్లు నియోజకవర్గంలో వ్యాపార, కార్మిక వర్గాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం స్థానిక హనుమాన్‌సర్కిల్‌లోని పెట్రోల్‌బంక్ తిమ్మారెడ్డి గెస్ట్ హౌస్‌లో పట్టణంలోని పలువురు వ్యాపారులు, అధ్యాపకులు, కార్మిక సంఘాల సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో నియోజకవర్గంలో చిన్న గొడవ కూడా జరగలేదన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. టీడీపీ టిక్కెట్‌ను ఆశిస్తున్న పక్కజిల్లాకు చెందిన వారు ప్రశాంతంగా ఉన్న గుంతకల్లులో అలజడిని సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని ప్రజలు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తన నియోజకవర్గం ప్రజలపై గానీ, పార్టీ కార్యకర్తలపై గానీ దౌర్జన్యాలకు పాల్పడుతామంటే సహించేది లేదన్నారు. వ్యాపార వర్గాలు, ప్రజల భద్రత తన బాధ్యతని ఆయన వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో జగనన్న చేసిన మంచిని, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని గమనించి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని వైవీఆర్ కోరారు. కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పెట్రోల్‌బంక్ వెంకటరెడ్డి, వ్యాపారవేత్తలు ఎం.తిమ్మారెడ్డి, యూసుఫ్‌ఖాన్, టీవీఎస్ మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజినేయులు, సరస్వతీ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ జోసెఫ్, రైల్వే మజ్దూర్ యూనియన్ నేత మస్తాన్‌వలి, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, లారీ ట్రాన్స్‌పోర్ట్, ట్యాంకర్ మెకానిక్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'మన ఊరికి మన వీరా'

బుక్కరాయసముద్రం: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మండలంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహిస్తున్నామని పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు మండలంలోని నీలాంపల్లి నాగలింగేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభిస్తారన్నారు. నీలాంపల్లి, పాత చెదుల్ల, కొత్త చెదుల్ల, రోటరీపురం గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన ప్రచారం చేస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం



డాక్టర్ రమణనాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల: శింగనమల సీహెచ్‌సీలో పని చేస్తూ పదోన్నతిపై వెళ్లిన డాక్టర్ మణనాయక్, డాక్టర్ అజేంద్ర, సిబ్బంది అనిల్‌కుమార్, సావిత్రమ్మను శుక్రవారం ఘనంగా సన్మానించారు. డీసీఎస్‌హెచ్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపర్‌డెంట్ చంద్రకళ, వైద్యులు ప్రవీణ్, జగదీష్, రమ్య, టిప్పు సుల్తాన్, సిబ్బంది వరలక్ష్మి, ఉమా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబరు శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం పోలీసులు కర్ణాటక మద్యం ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. వారి నుంచి 702 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు.. ఎస్‌ఐ నబీరసూల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నిఘా వేశారు. పత్తికొండకు చెందిన ఎరుకల సుజాత, ఎరుకల నాగేంద్ర మద్యం ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారు.

మద్యం విక్రేత అరెస్టు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని మోదీనాబాద్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న తెల్లఆకుల బలరామ్‌ను అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపారు. అతడి నుంచి 10 (180 ఎంఎల్) మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. జడ్జి ఆదేశాల మేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు.

'మాకు అన్యాయం చేయొద్దు'

గుంతకల్లు: గుంతకల్లు అసెంబ్లీ టిక్కెట్‌ను జితేంద్రగౌడ్‌కే కేటాయించాలని పట్టణ టీడీపీ నాయకులు చంద్రబాబు వద్ద మొర పెట్టుకున్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని టీడీపీ అధినేత చంద్రబాబు ఇంటి వద్ద కాపు కాశారు. క్వానాయ్ బయలుదేరే సమయంలో చంద్రబాబు సార్..మాకు అన్యాయం చేయకండి..పార్టీనే నమ్ముకుని ఉన్నామని, ప్రక్క జిల్లా నుంచి అరువు తెచ్చుకున్న నాయకుడు (గుమ్మనూరు జయరామ్) గుంతకల్లులో పనికి రాడంటూ నినదించారు. దీంతో క్వానాయ్ నిలిపిన బాబు.. వారి వద్ద నుంచి బొకేతోపాటు వినతిపత్రం తీసుకున్నారు. ఆయన వాటిని తీసుకొని ఏమీ చెప్పకుండా అక్కడ నుంచి జారుకున్నారు. దీంతో టీడీపీ నాయకులు అసంతృప్తి చెందారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



పామిడి: బీఎల్‌ఓలకు సూచనలిస్తున్న గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి

పామిడి: సార్వత్రిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు, అనధికారులు సమన్వయంతో పనిచేయాలని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ సభా భవనంలో బీఎల్‌ఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పాటించాలన్నారు. కోడ్ ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీ చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడీఓ ఎ.శ్రీనివాసరావు, ఎంఈఓ జయానాయక్, ఏఓ డి.లీనా వసుంధర, డీటీ జీ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓఆర్డీ బీవీ శశికళ, సచివాలయ సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

పుట్లూరు: ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ మల్లికార్జునస్వామి, ఎంపీడీఓ దస్తగిరి సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి, ఆదర్శ పాఠశాలలను పరిశీలించారు. రాజకీయపార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధుల ఫోటోలు, క్యాలెండర్లు తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి, ఆర్‌ఐ క్రిష్ణప్ప, వీఆర్‌ఓ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియమావళి పక్కాగా అమలు చేయాలి



మాట్లాడుతున్న ఈఆర్వో రామభూపాల్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి రామభూపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని మండలాల అధికారులకు ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ ప్రకటనలు ఉన్న హోర్డింగ్‌లు, పోస్టర్లు, కటౌట్లను తక్షణమే తొలగించాలన్నారు. సీ-విజిల్‌లో నమోదయ్యే ఫిర్యాదులను వంద నిమిషాల్లో, మీడియాలో ప్రచురితమైన వార్తలపై 24 గంటల్లో స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించి నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. కోడ్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రచారంలో పాల్గొంటే ఎన్నికల సంఘం వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. డీఎస్పీ గంగయ్య మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి ఆంజనేయులు, మండల స్థాయి అధికారులు, బీఎల్‌ఓలు, రెవెన్యూ, పంచాయతీరాజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి



ప్రచారంలో పాల్గొన్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్/పెద్దపప్పూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. పట్టణంలోని యల్లనూరు రోడ్డులో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందచేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయాలని కోరారు. అలాగే పెద్దపప్పూరు మండలంలోని జోడిదర్మాపురం (అగ్రహారం), వెంగంపేట, సుంకేసులపల్లి గ్రామాల్లో సాయిప్రతాప్ రెడ్డి పర్యటించి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీ నాగవేణి, నాయకులు రామాంజుల రెడ్డి, రామచంద్ర (కాశీ), హరినాథరెడ్డి, నాగిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గంగిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, గంగశేఖర్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అశ్వర్థం ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, వరదాయపల్లి శివారెడ్డి, నామనాంకపల్లి రఘునాథ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంటు అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి వచ్చిన తరువాతే ఆలయం నిర్మించాలి

నార్పల: ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతి వచ్చిన తరువాతనే బి.పప్పూరులో శివాలయం నిర్మాణ పనులు చేయాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ రాముడు, ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం వారు అధికారులతో కలసి బి.పప్పూరు గ్రామాన్ని సందర్శించారు. అక్కడి గ్రామస్తులతో సమావేశమయ్యారు. శింగనమల రిటర్నింగ్ అధికారి అనుమతి వచ్చే వరకు నిర్మాణ పనులు చేయవద్దన్నారు.ఈ కార్యక్రమంలో డీటీ లక్ష్మీనరసింహులు, ఈఓఆర్డీ శైలజారాణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



సీతారాముల కల్యాణోత్సవ దృశ్యం

యాడికి: మండలంలోని ఆస్పత్రి కాలనీలో ఉన్న సీతారాముల దేవాలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సూర్యనారాయణ రూ.2 లక్షలు విలువ చేసే సీతారాముల లక్ష్మణ, అంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కల్యాణ మండపంలో సీతా రాముల కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు. ఇక నుంచి ఏటా శ్రీరామనవమి రోజు కల్యాణోత్సవం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

పెద్దవడుగూరు: ఫ్యాక్షన్ గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్, బీఎస్ఎఫ్ డీఎస్పీ సంతోష్‌భట్, ఎస్‌ఐ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం మండలంలోని చిత్రచేడు, దిమ్మగుడి, చిట్టూరు, చిన్నవడుగూరు గ్రామాల్లో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఓటర్లను ఎవరైనా ప్రభావితం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

'శేషయ్య స్వామి సేవలు మరువలేనివి'

నార్పల: మండల కేంద్రంలోని తిక్కయ్యస్వామిఆలయంలో ప్రధాన అర్చకుడిగా ఉంటూ ఆలయాల అభివృద్ధి, వృద్ధాశ్రమం నిర్మాణాలతో పాటు ఎన్నో సేవలు చేసిన శేషయ్యస్వామిని మరవలేమని వైఎస్సార్‌సీపీ నాయకుడు, అనంతపురం మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం శేషయ్యస్వామి వర్థంతి సందర్భంగా మండల కేంద్రంలోని వృద్ధాశ్రమం వద్ద ఉన్న ఆయన సమాధికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

పి.ఎర్రగుడిలో పారిశుధ్య పనులు

గుత్తి రూరల్: మండలంలోని పి.ఎర్రగుడి గ్రామంలోపారిశుధ్య ముమ్మరంగా పనులను చేపట్టారు. శుక్రవారం సర్పంచ్ పాపన్న గ్రామంలోని డ్రైనేజీ కాలువలు, ప్రధాన రహదారులను శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం, మురుగును తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ నెల 28న గ్రామంలోని ఎస్టీ కాలనీలో రామాలయం ప్రారంభోత్సవం ఉండటంతో వీధి లైట్లను వేయించారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

ఘనంగా మారెమ్మ విగ్రహ ప్రతిష్ట



అలంకరణలో అమ్మవారు

పెద్దవడుగూరు: మండలంలోని దిమ్మగుడి ఎస్సీ కాలనీలో మాకిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఆయన కుమారులు రూ.30 లక్షలతో మారెమ్మ దేవాలయం నిర్మించారు. శుక్రవారం మారెమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

గుంతకల్లుటౌన్: రంజాన్‌ను పురస్కరించుకుని పట్టణంలోని ధర్మవరం గేట్ ఏరియాలో తేజ స్వీట్స్ అధినేత జి.దివాకర్ గుప్త ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయి

యాడికి: క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అన్నారు. శివలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను చెన్నకేశ స్వామి దేవాలయ ఎదుట నిర్వహించారు. పోటీలకు 32 జట్లు హాజరయ్యాయి. కార్యక్రమంలో ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఆలయ కమిటీ చైర్మన్ బొంబాయి రామిరెడ్డి, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, వెంకటరాముడు, వార్డు మెంబర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులకు బొంబాయి రమేష్ నాయుడు భోజన వసతి కల్పించారు.

జూదరుల అరెస్ట్

పుట్లూరు: మండలంలోని ఎల్లుట్లలో శుక్రవారం పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ హేమాద్రి తెలిపారు. వారి నుంచి రూ.3080 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు

ప్రకృతి సిద్ధ రసాయనాలే మేలు



రంగులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

బుక్కరాయసముద్రం: హోలీ రోజు ప్రకృతి సిద్ధంగా దొరికే పదార్థాలతో చేసిన రంగులు చల్లుకుంటేనే మేలు అని ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్స్ డిపార్ట్‌మెంట్ వారు విమెన్ ఎంపర్మెంట్ సెల్, ఎలక్ట్రా కురిక్యూలర్ ఆక్టివిటీస్ వారు సంయుక్తంగా పర్యావరణ స్పృహకు ప్రాధాన్యత ఇస్తూ సహజ రంగులను ప్రదర్శించే వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో బీటెక్ విద్యార్థులు బీట్‌రూట్, క్యారెట్, బచ్చలి కూర, సహజ పువ్వులు మొదలైన వాటితో రంగులు తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి, విమెన్ ఎంపర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ వినత, ఎక్స్ట్రాకురిక్యూలర్ ఆక్టివిటీస్ వహిదా, అధ్యాపకులు పాల్గొన్నారు.